namasthetelangaana.com

నమస్తే తెలంగాణ

మన పత్రిక మన ఆత్మ గౌరవం

BETA

**Page No: 14 Date 24-Dec-2015**

# ఇన్‌కాయిస్ పరిశోధనాయాత్ర సక్సెస్

- సముద్రగర్భంలో మార్పులపై అధ్యయనం
- మారిషస్‌లో ముగిసిన సాగరనిధి అన్వేషణ

**దుండిగల్, నమస్తే తెలంగాణ:** భారత జాతీయ మహాసముద్ర సమాచార సేవాకేంద్రం (ఇన్‌కాయిస్) ఆధ్వర్యంలో ఈ నెల 4న ప్రారంభించిన అంతర్జాతీయ హిందూ మహాసముద్ర అన్వేషణ తొలి విడత యాత్ర విజయవంతంగా ముగిసింది. సముద్రగర్భంలో ప్రవాహాలు, లవణీయత మార్పులపై అధ్యయనం లక్ష్యంగా ఈ యాత్ర కొనసాగింది. బెంగళూరుకు చెందిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ప్రొఫెసర్ డీ వినయ్‌చంద్రన్, ఇన్‌కాయిస్‌కు చెందిన డాక్టర్ సత్యప్రకాశ్ నేతృత్వంలో ఈ పరిశోధన కొనసాగింది. సాగర్ నిధి అనే నౌకలో సుమారు 18రోజులపాటు కొనసాగిన అన్వేషణ యాత్ర ఈ నెల 22న మారిషస్‌లో ముగిసినట్లు ఇన్‌కాయిస్ అధికారులు పేర్కొన్నారు. హైదరాబాద్ నగర శివారులోని కుత్బుల్లాపూర్ మండలం ప్రగతీనగర్‌లో ఇన్‌కాయిస్ ఉన్నది.



పరిశోధనలో పాల్గొన్న సైంటిస్టులు

ఈ సంస్థకు చెందిన 12మంది శాస్త్రవేత్తలు, ఇజ్రాయెల్, సింగపూర్, ఆస్ట్రేలియా, బ్రిటన్‌కు చెందిన 25మంది శాస్త్రవేత్తలు ఇందులో పాల్గొన్నారు. కేంద్రమంత్రి సుజనాచౌదరి ఈ యాత్రను ప్రారంభించినట్లు తెలిపారు. సముద్రగర్భంలో చోటుచేసుకుంటున్న మార్పులను అధ్యయనం చేయడం కోసం ఇంటర్ గవర్నమెంటల్ ఓషియనోగ్రాఫిక్ మిషన్ సహకారంతో ప్రతీ 50 ఏండ్లకోసారి ఈ యాత్ర చేపడుతామని ఇన్‌కాయిస్ తెలిపింది. తూర్పున 67 డిగ్రీల రేఖాంశం మీదుగా ఈ పరిశోధన కొనసాగింది.